## కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలి

**కీసర, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుగనున్నాయని అందుకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలని ఎంపి సంతోష్‌కుమార్‌కి సోమవారం ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి, నాయకులు నాయకపు వెంకటేష్, గండు బాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపి సంతోష్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేటి నుంచి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజులో పాటు అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఎం.ప్రభాకర్‌రావు, అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. నేటి నుంచి ఈ నెల 22 వరకు జాతర వేడుకలు జరుగుతాయని, షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు చుట్టు ఉన్న నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు తీర్చుకుంటారని, భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 14వ తేదిన గణపతి పూజా, పుణ్యా:వాచనం, రుద్ర హోమము, అంకురార్పణము ధ్వజారోహణము, 15వ తేదిన ఉదయం గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం, 16వ తేదిన ఏకాదశి, రుద్రాభిషేకం, నందిసేవా, రాత్రికి అగ్నిగుండాలు, 17వ తేదిన ద్వాదశి, రుద్రాభిషేకం, 18న బహుల త్రయోదశి, మహాశివరాత్రి ప్రత్యేక పూజలు, 19న చతుర్థశి, రుద్రహోమం, పూర్ణాహుతి, 20వ తేదిన అమావాస్య, రాత్రి 9 గంటలకు పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం, 22న విదియ, శివతీర్థం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రహ్లాదాచార్యులు తెలిపారు.

# రోడ్డు విస్తరణ పనులకు అందరూ సహకరించాలి

## సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణనాయక్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** పాత జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పట్టణంలో 75 ఫీట్ల రోడ్డు విస్తరణకు ప్రజలందరూ సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ నారాయణ నాయక్ తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను సోమవారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ నారాయణనాయక్ స్థానిక మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, ఏసీపీ కుషాల్కర్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ కమీషనర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణంలో రోడ్డు సహితం అందుకు అనుగుణంగా ఉంటేనే ప్రజలకు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందని, ట్రాఫిక్ సమస్య సహితం తలెత్తకుండా ఉంటుందని అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పరిగి రోడ్డులో ట్రాఫిక్ సమస్యను నివరించడానికి విద్యుత్ కార్యాల యం ఎదుట ఓ యూటర్న్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జడ్చర్ల వైపు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ చౌరస్తా, మహబూబ్‌నగరరోడ్డులో రోడ్డు గుంతలను పూడ్చాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు. పట్టణ ముఖ్యకూడలిని సుందరీకరణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని అక్కడ అవసరమైన ఏర్పాట్లు సమీక్షంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ వెంకన్నబాబు, ట్రాఫిక్ సీఐ శ్రీశైలంయాదవ్, ఆర్ అండ్ బీ డీఈ రవీందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలను ఇస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణనాయక్


కీసరగుట్టలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిపిఓ రమణమూర్తి

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**కీసర, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా డిపిఓ రమణమూర్తి అన్నారు. సోమవారం కీసరగుట్టలో మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుగనున్న మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తామన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల భోజనానికి కావాలసిన స్టోర్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రమాదేవి, ఎంపిఓ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

## సరియైన ఆర్థిక వ్యవహారాలే మోసపోకుండా కాపాడుతాయి : కలెక్టర్


పోస్టర్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, పిబ్రవరి 13, ప్రభాతవార్త:** సరియైన ఆర్థిక వ్యవహారాలే మిమ్ములను మోసపోకుండా కాపాడుతాయని జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫైనాన్సియల్ లిటరసి వారోత్సవాలలో భాగంగా బ్యాంకర్లు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పిబ్రవరి మాసంలో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఆర్థిక లావాదేవిలలో మోసపోకుండా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 13 నుంచి 17 వరకు లిటరసి క్యాంపులు నిర్వహించి సైబర్ నేరాలు యాప్‌ల ద్వారా రుణాలపై, జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు మోసపోకుండా ఆర్‌బిఐ ఆమోదం ఉన్న బ్యాంకుల ద్వారానే రుణాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్, ఎల్‌డిఎం రాంబాబు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం

### మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండలం పులిమద్ది గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే.. హత్ జోడో అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో విలువైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తితో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమన్ని ప్రారంభించిదం జరిగిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు రాహుల్ గాంధీ సందేశాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాక్షసా పాలనను అంతమొందించేంత వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిద్రపోయే ప్రసక్తి లేదని ఉద్ఘాటించారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల సమయంలో లెక్కలేని హామీలు ఇచ్చారని, ప్రస్తుతం నాలుగు పథకాలు మాత్రమే కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే..ఏక కాలంలో రూ.2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతు బంధు సైతం ఎకరానికి 10 వేల నుంచి 15 వేలు పెంచి ఇస్తామని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిరుపేదలకు ఇచ్చి అసైన్డ్ భూములను కేటీఆర్ దోస్తులకు అప్పనంగా అప్పగించారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కేంద్ర ప్రభు త్వం ప న్నుల రూపంలో ప్రజల ఁ పీడించి కార్పొరేట్ బడాబాబుల కు దోచిపెడుతుందని దేశ ప్రజలు ఈ విషయన్ని గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ది చెప్తారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ మతాల పేరుతో దేశాన్ని విధ్వంసం చేసే కుట్ర చేస్తుందని అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రాష్ట్రాన్ని అదో గతి పాలు చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, ఎంపీటీసీ అనసూయ, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు అనంత్ రెడ్డి, జాఫర్, రఘుపతి రెడ్డి, శివయ్య, మనోహర్ గౌడ్, అయూబ్ అన్సారీ, జంగయ్య, బస్వారాజ్, హన్మంత్, శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


పులిమద్దిలో పర్యటిస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్


గౌడవెల్లిలో స్వామి వారిని దర్శించుకున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## గౌడవెల్లిలో ఘనంగా మల్లన్న జాతర

### స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో మల్లన్న జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం స్వామి వారి కళ్యాణం, అగ్ని గుండాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలను జరిపారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు నిర్వహించి స్వామి వారిని నైవేద్యం సమర్పించారు. ఈ ఉత్సవానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అదే విదంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డీనేటర్ హరివర్ధన్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ ఎంపీపీ పద్మ జగన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రణదీప్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఆయా పార్టీల నాయకులు జగన్‌రెడ్డి, రమణారెడ్డి, రవి ముదిరాజ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బీరప్ప స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం తదితరులు

## వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణం

**పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని మంచన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ బీరప్పస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నాల్గు రోజులపాటు జరుగుతున్న బీరప్ప దేవాలయ ఉత్సవాల సందర్భంగా శని, ఆది వారాల్లో శ్రీ మల్లిఖార్జున స్వామి ఉత్సవాలు జరిగాయి. గ్రామంలోని మహిళలు సోమవారం ఉదయం పలు రకాల పిండివంటలు తయారుచేసి స్వామివారికి నైవేద్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు)డోలు వాయిద్యాల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ బోనాలతో గ్రామం నుండి దేవాలయం వరకు భారులు తీరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోతురాజుల విన్యాసాలు, శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి. మధ్యాహ్నం ఒగ్గు కళాకారులు (బీర్లవారు) శ్రీ బీరప్ప స్వామి జీవత చరిత్రను కళారూపాలు (ఒగ్గుకథల) ద్వారా తెలియజేస్తూ, భాజా భజంత్రీలు, డోలు వాయిద్యాల మధ్య స్వామివారి కళ్యాణం చూడముచ్చటగా సాగింది. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, పరిగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్కం సత్యనారాయణలు, చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేకు గ్రామ కురుమ సంఘం అద్వర్యంలో గొంగడితో సన్మానించారు. పాల్గొన్న భక్తులకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాధాలు అందజేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదిగల ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే బిజెపికి రాజకీయ సమాధి కడతాం

### ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు రవికుమార్ మాదిగ


ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**కొత్తూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు అన్ని కలిపి విజయవాడ జాతీయ రహదారిని బాటాసింగారం పరిధిలో దిగ్బంధించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొత్తూర్ మండల మాజీ అధ్య క్షులు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ పాల్గొన్నారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అబ్దుల్లాపూ ర్‌మెంట్ పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాదిగల ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే బీజేపీ రాజకీయ సమాధి కడతామన్నారు. బీజేపీ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ పట్ల జాప్యం చేస్తుందని, బీజేపీ అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగ ఉపకులాల ఓట్లను వేయించుకుని అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు గడుస్తున్న నేటికి వర్గీకరణ జరగలేదన్నారు. ఇకనైన వారు ఈ విషయంలో వీడనడిమాలు జాప్యాన్ని వీడనాడి వర్గీకరణను చేపట్టి మాదిగ, మాదిగ ఉపకులాల ఎన్నో ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చాలని వర్గీకరణ చేయకపోతే బీజేపీకి తగిన గుణ పాఠం చేప్తామని, ఇకనుంచి మాదిగ పల్లెల్లోకి మాదిగ వాడల్లోకి బీజేపీ నాయకులను రానివ్వమ న్నారు. ఎమ్మార్ ్పిఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ ఎర్ర నవీన్‌కుమార్ మాదిగ, ఎమ్మెసీ సీనియర్ నాయకులు బక్కని రవిమాదిగ, ఎమ్మెసీ జిల్లా నాయకులు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు శేఖర్ మాదిగ, నందిగామ మం డల అధ్యక్షుడు సాకుమార్ మాదిగ, యాచారం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమ్ము మహేష్, ఆనంద్‌మాదిగ, కొందుర్గు మండల మాజీ ఇంచార్జీ ఎంజీ శ్రీకాంత్ ఉన్నారు.

## అంగన్‌వాడీలు చిన్నారుల భవిష్యత్‌కు పునాధులు

### - శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు మంచి విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్తుకు పునాధులు వేస్తున్నాయని శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్టాండింగ్ కమిటీ ఛైర్ పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ... స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం వారి కార్యాక్రమాలపై పూర్తి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు పౌష్టికాహారంతో పాటు విద్యాబోధన కూడా చిన్నారులకు అందిస్తున్నారని, ఈ విషయం ప్రతి ఒక్కరికి చేరే విధంగా అంగన్‌వాడీ సిబ్బంది ప్రయత్నించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అధిక సంఖ్యలో చిన్నారులు చేరే విధంగా ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వార తమ సిబ్బంది గర్బిణీ స్త్రీలకు, చిన్నారులకు విశేషమైన సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు. వారి సేవలు అమోఘమని ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ఇదేవిధంగా విధులు నిర్వహించాలని అన్నారు. జడ్పీ సీఈఓ దిలీప్, డీప్యూటీ సీఈఓ రంగారావు, డీడబ్ల్యూఓ మోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

- రెండు నెలల్లో రూ.90వేల లోపు పంట రుణాలు మాఫీ
- ఇబ్రహీంపట్నంలోకి ప్రగతి నివేదన పాదయాత్ర
- సీతరాంపేట్ అభివృద్ధికి రూ.5లక్షలు మంజూరు
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:** అన్న పెట్టే రైతుకు ముఖ్యమంత్రి కేసిఆర్ అండగా ఉంటాడని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 23వ రోజు ఇబ్రహీంపట్నం మండలం సీతరాంపేట్ గ్రామంలో అడుగు పెట్టింది. స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి కాలనీ, ప్రతి గడపకు తీరుగుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరాంచారు. అనంతరం గ్రామంలోని చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడానికే ఈ పాదయాత్రను చేపట్టానని అన్నారు. మహిళలకు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ ఇచ్చి మంచినీరు అందిస్తున్నారన్నారు. గంతలో రైతులు పంట పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చుకునేవారు. కాని ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు అప్పుల పాలు కావద్దని పంట పెట్టుబడి సాయంగా ప్రతి సీజన్‌లో ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నారన్నారు. రైతులు పంట పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలను వచ్చె రెండు నెలల్లో రూ. 90వేల లోపు ఉన్న రుణాలను మాఫీ చేయటం జరుతోందన్నా రు. గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజి వ్యవస్థ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రూ.5లక్షలు మంజూరు చేశారని చెప్పారు. గ్రామంలో ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారందరూ మీసేవాలో ధరఖాస్తు చేసుకోవాలని వివరించారు. పాదయాత్రలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ శ్రీలతరాంబు, బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు వంశీకృష్ణ, మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేరెడ్డి, ప్రదాన కార్యదర్శి వేణుగోపాల్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అకుల యాదగిరి, ఏయంసి చైర్మన్ చంద్రయ్య, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ బాల్‌రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న చైర్మన్ బి.కొండల్ రెడ్డి

## అంధత్వ నివారణకు కంటి వెలుగు : చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కంటి సమస్యల నివారణకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యసేవలు అందించి మందులు, కంటి అద్దాలు అందజేస్తుందని ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని 9వ వార్డులో సోమవారం ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని చైర్మన్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగులో ప్రజలు పాల్గొని వైద్యసే వలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు స్థానిక మున్సిపల్ కమిష నర్ ఎ. సురేశ్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు, కంటి వైద్య నిపుణులు ఉమామహేశ్వర్‌రావు, దీప్తి, సాయి, శివ, సురేశ్, ఉపేందర్, డేవిన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు బిఓసీడబ్ల్యు కార్డు తీసుకోవాలి



కార్మికులతో మాట్లాడుతున్న కళావతి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** భవన, ఇతర రంగాలలో పనిచే స్తున్న కార్మికులు తమ సామాజిక భద్రతకై అర్హులైన ప్రతిఒక్కరు తప్పని సరిగా బిఓసీడబ్ల్యు కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కార్మికశా ఖ అధికారి కళావతి అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామంలో బిఓసీడబ్ల్యు(బిల్డింగ్ అండ్, కన్స్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్)కార్డు గురించి కార్మికులకు అవగామన కల్పించారు. కార్మికులు సామాజిక భద్రత పొందేందుకు భవన నిర్మాణ సంఓమ బోర్డు ద్వారా ఈ కార్డులు జారీచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ద్వార విద్యా, ప్రసూతి, పెన్షన్, సహజ, ప్రమాదం వలన మరణం, అందే సహాయంను ఆమె కార్మికులకు వివరించారు. సంఘం నాయకులు మొగులయ్య, కార్మి కులు శ్రీశైలం, వెంకటయ్య, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 13,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గూడ వెంకటస్వామి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఒకటవ వార్డులో 5లక్షల వ్యయంతో సిసి రోడ్డును ప్రారంబించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో సిసి రోడ్డులను మంజూరు చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫిజ్, ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, చంద్రబాబు, మాణెయ్య, మోతిలాల్, శేఖర్, శివరాజ్, సత్యం పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లీరన్నస్వామికి పూజలు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 13,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో గల ఎల్లీరన్నస్వామికి శివ స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిశేఖం, భిల్వార్చణ కార్యక్రమాలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే ఎల్లీరన్నస్వామిని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, బాల్‌రాజు. బుగ్గయ్య, వీరేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**కొడంగల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** కొడంగల్ తహసీల్దార్ కార్యలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు ప్రజావాణిలో రెండు దరఖాస్తులు రావడం జరిగిందని ఒక పిటిషన్ అక్కడే తీర్మానం చేయడం జరిగిందని, రెండవది అన్ని డాక్యుమెం ట్స్ పరిశీలించి సరిచేయడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 14వ తేదిన ఉదయం 11 గంటలకు ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన మండల పరిషత్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు ఎల్లగమోని అంజయ్యయాదవ్, జడ్పీటీసీ సభ్యురాలు ఎదిరా రాగమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని వివరించారు. అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో యుక్తంగా తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. మండల ప్రాదేశికా సభ్యులు, సర్పంచులు అందరూ సకాలంలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## అసైన్డ్ భూములకు పాసుపుస్తకాలు ఇవ్వండి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్ గ్రామంలోని 360 సర్వేనంబర్‌లో ఉన్న అసైన్డ్ భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ తహసీల్దార్ షర్మిలకు దళిత, ప్రజాసం ఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూర్ గ్రామంలో 360 సర్వేనం బర్‌లో 3వందల ఎకరాల భూమికి గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిం దని, డిజిటల్ పట్టాలు వచ్చిన తర్వత 3వందల ఎకరాల అసైన్డ్ భూమి లో 160మంది రైతులు ఉండగా అందులో 130 మందికి మాత్రమే డిజి టల్ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 30మంది రైతులను పెండింగ్‌లో పెట్టడం జరిగిందని, గతంలో తహసీల్దార్‌తోపాటు జిల్లా కలెక్టర్‌కు అనేక సార్లు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. కానీ నేటికి సమస్య పరిష్కరం కాలేదని ఈ విషయంను త్వరగా పరిష్కరించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చివారికి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరడం జరిగిందన్నారు. కొత్తూర్ చంద్రయ్య కుల హక్కు ల పోరాటసమితి, లక్ష్మయ్య ఉమ్మడి జిల్లా కెవిపిఎస్, చంద్రయ్య కెవి న్‌పిఎస్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌యాదవ్

**తాండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** తాండూరు పట్టణానికి చెందిన సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్‌యాదవ్ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు, శివస్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం నుండి మూడు రోజుల పాటు భక్తులకు, శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం 7గంటలకు శివ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత 8సంవత్సరాలుగా శ్రీశైలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం శంకర్‌యాదవ్ తన తండ్రి హన్మయ్య, కుమారుడు అభినవ్, స్నేహితులతో కలిసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగాధర్ స్వామి, వికారాబాద్ జిల్లాకు చెందిన వాస్తు జ్యోతిష్యులు విశ్వం పంతులు బృందం ఆశీర్వచనాలు తీసుకొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, బంటారం మాజీ ఎంపీపీ రాములు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, మిత్రబృదం సభ్యులు జొన్నల వినోద్‌కుమార్, కుర్వ మనోహర్, ప్రేమ్ కుమార్, బంటు మల్లప్ప, అరవింద్, ప్రేమ్‌కుమార్, వేణుగోపాల్, మల్‌రెడ్డి, మల్లేష్, విట్టల్ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పోటీపరీక్షల పుస్తకాల పంపిణీ



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గ్రంథాలయానికి పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కందకట్ల మాధవరెడ్డి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగుతుండటంతో నిరుద్యోగులు, విద్యార్థులు గ్రూపు-1, 2, 3, 4, ఇతర పోస్టులకు ధరఖాస్తు చేసుకొని పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్నారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలు తక్కువగా ఉండటంతో సహాయ గ్రంథపాలకురాలు విజయలక్ష్మి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన పోటీపరీక్షల, విజ్ఞా న సంబంధమైన పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయానికి వితరణ చేశారు. పర్యావరణ పుస్తకాలు, విపత్తునిర్వహణ, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, అర్థమెటిక్, రీజనింగ్, తెలంగాణ విధానాలు, గ్రూపు-4, ఆధునిక భారతదేశం, గవర్నెన్స్ తదితర పుస్తకాలను మాధవరెడ్డి గ్రంథాయాలనికి అందించారు. రె ండు సంవత్సరాల క్రితం కూడా గ్రంథాలయానికి పలు పుస్తకాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, సామాజిక అవగాహన కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మేకల నర్సి ంగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డులో మంటలార్పిన ఫైర్‌సిబ్బంది

**చైర్‌పర్సన్, కమిషనర్ పరిశీలన**



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డులో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. పట్టణంలో సేకరించిన చెత్తను మున్సిపల్ కార్మికులు సర్వేనంబర్ 152లోని డంపింగ్‌యార్డ్‌కు తరలించి చెత్తతో ఎరువుల తయారీ చేసేందుకు తడి, పొడి చెత్తలను వేరుచేస్తు న్నారు. ఇక్కడ చెత్త పెద్దఎత్తున పేరుకుపోవడంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని చెత్త దగ్ధం అవుతుండగా ఫైర్‌కు సమాచారం అందించారు. ఈమేరకు హెచ్‌పిసిఎల్ నుంచి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ఫైర్ ఇంజన్‌తో మంటలు అర్పివేశారు. జేసీబీతో చెత్తను వేరు చేయించి మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జ ంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డిలు చేరుకొని డంపింగ్‌యార్డును పరిశీలించి మంటలు రావడానికి గల కారణాలు తెలుసుకున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలోపడి వ్యక్తి మృతి

**దౌల్తాబాద్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు బావిలోపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్, మృతుడి కుమారుడు లాల్‌సాబ్ తెలిపినవివరాల ప్రకారం ఈర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి మహమూద్ సోమవారం మధ్యా హ్నం సమయంలో తన కొడుకైన ఎండి లాల్‌సాబ్‌తో కలిసి చేపలు పట్టడానికి గ్రామ సమీపంలో ఉన్న యాతల్‌గడ్డ బావికి వెళ్ళాడు. అక్కడ చేపటు పట్టేందుకు ఎండి మహమూద్ బావిలోకి బావిలోకి దిగగా కాలుజారడంతో బావిలోని నీటిలో ముని గిపోయాడు. అక్కడే ఉన్న మృతుడి కుమారుడు లాల్‌సాబ్ గమనించి గ్రామంలోకి వచ్చి తెలిసినవారికి జరిగిన విషయం చెప్పి వారిని బావి దగ్గరకు తీసుకువెళ్లాడు. అక్కడికి చేరుకున్న వారు వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి కోసం బావిలో గాలింపు చేపట్టారు.



స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

**పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని బుయ్యని మనోహర్‌రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు గంగాధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి అందబాటులో లేనందున సోమవారం బిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పూడూరు మండలం ఎన్కెపల్లి శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్వహించే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు బిఎంఆర్ ఫౌండేషన్ అందించే ఈ గైడ్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, నాయకులు సిరాజ్, మధు, పాఠవాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనేవ్యక్తి గుండుపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డిసిసి అద్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆదేశానుసారం పార్టీ నాయకులు మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజిరెడ్డి, భూపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం నిర్లక్ష్యానికి గురైంది

**టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి**



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడా రవి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** గత 7, 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక, బదిలీలు లేక చాలా నిరాశ చెందారని టీఎస్‌యూటీఎప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎన్నికల రాబోతుండటంతో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మద్దతుగా షాద్‌నగర్ నియోజకవర్గంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాపన్నగారి మాణిక్యరెడ్డికి మద్దతుగా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పాడి ప్రచారం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా తన ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్, షాబాద్ మండలాల్లో, రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలో కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత 7, 8 సంవత్సరాల నుంచి విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, బదిలీలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన పోరాటం వల్లనే ఈ మధ్యనే ఉపాధ్యాయ ఎన్నికల షెడ్యూల్ రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో సరియైన ఉపాధ్యాయుల నియామకాలు లేక విద్యార్థులకు సహితం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ మున్సిపల్, ఎయిడెడ్, గురు కులాలు, మోడల్స్ స్కూల్స్‌గా వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్నాయని, కేజీబీవీ ఉపాధ్యాయులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతు నేడు విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు అన్ని పరిష్కారం అవ్వాలంటే నిజాయితీగా పనిచేసే నాయకుడు మన టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారికి మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు కె.వెంకటయ్య, జి.శివారెడ్డి, ఎన్.నర్సింహులు, మండలాల బాధ్యులు బి.కృష్ణయ్య, బి.సత్యం, వలిగి కృష్ణ, పి.శేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, రాజేశ్వరి, అరుణ, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపకారాలను మరువకు..

**షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

పిల్లల జీవితానికి తల్లి దండ్రులు మూలస ్తంభం, కానీ ఈరోజుల్లో పిల్లలు తల్లిదండ్రుల ఆధరణను మరిచిపోతున్నారు. వారు మమ్మల్ని పెంచారని మర్చిపోతారు. వారు జీవితాంతం మన కోసం కష్టాలు పడ్డారనే విషయాన్ని మరిచిపోతున్నారు. సంత్ శ్రీ ఆశారాంజీ బాపు గత 17సంవత్సరాలుగా తల్లిదం డ్రుల పూజా దినోత్సవాన్ని జరుపుకోవడానికి సమాజానికి యావత్ దేశానికి స్ఫూర్తిని అందించారు. సోమవారం షాబాద్ మండలం పీఆర్ఆర్ స్టేడియంలో సంత్ శ్రీ ఆశారామ్ జీ ఆశ్రమం శంషాబాద్ ఆధ్వర్యంలో అమ్మానాన్న పూజా కార్యక్రమం నిర్వహించబడింది. అందులో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పూజలు చేసి, హారతి ఇచ్చి, తిలకం వేసి ప్రదక్షిణలు చేసి, ప్రసాదం తినిపించి వారు చేసిన ఉపకారాన్ని మనసారా అర్థం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఈరోజుల్లో ఫిబ్రవరి 14 సందర్భంగా పూజ్య ఆశారామ్ బాపూజీ స్ఫూర్తితో వేలాది చోట్ల ఈ అమ్మానాన్న పూజ కార్యక్రమాలు పెద్ద ఎత్తున్న నిర్వహి స్తున్నా రు. పాఠశాలలు, సొసైటిలు, గ్రామాలు, ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్కడ పెద్ద పెద్ద హోర్డింగ్‌లు వేస్తున్నారు. సోషల్ మీడియా, వార్త పత్రికలు మొదలైన వాటి ద్వారా ప్రచారం చేస్తున్నారు. అందరిని మరిచినా నీ తల్లిదండ్రులను మాత్రం మరవకు అంటూ బాపూజీ భక్తులు ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు సందేశం ఇస్తున్నారు. ఈకార్యక్రమంలో అందరి హృదయాలు ఎంతో పవిత్ర భావంతో నిండిపోయాయి. పూజ చేసేటప్పుడు తల్లిదండ్రులు, పిల్లల కళ్లల్లో నీళ్ల తిరిగాయి. ఈకార్యక్రమంలో ఎంతో కనువిందైన దృశ్యాలు కనిపించాయి. ఈకార్యక్రమంలో మౌంటెసరీ హై స్కూల్, నవజీవన్ హై స్కూల్, టీఎస్ మోడల్ స్కూల్, ధ్యాన హిత స్కూల్, శ్రీచైతన్య, సరస్వతి శిశు మందిర్, జిల్లా పరిషత్ హై స్కూల్ (బాయ్స్), కసూ ర్బాగాంధీ బాలికల విద్యాలయం మొదలగు స్కూల్స్ ప్రిన్సిపల్స్ కూడా ఈకార్యక్రమం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అమ్మానాన్న యొక్క గొప్పతనాన్ని వారిని గౌరవించడం వలనే కలిగే లాభాలను ఎంతో అధు ్భ తంగా చెప్పారు. ఇలాంటి అధ్భుత కార్యక్రమాన్ని ఎపు ్పడు చూడలేదని తల్లిదం డ్రులు విద్యార్థులు ఉన్నారు. ప్రతి సంవత్సరం 14 ఫిబ్రవరి వాలెంటైన్ డే కాకుండా అమ్మనాన్న పూజా చేస్తామని అందరూ పిల్లలు సంకల్పం చేశారు. సంత్ శ్రీ ఆ శ్రమం సంచాలకులు యగ్నేశ్వర్‌నాయుడు, పరమేశ్వర్, డా.అమరనాథ్, శరద్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



తల్లిదండ్రులకు హారతి ఇస్తున్న విద్యార్థులు



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

## బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో సోమవారం నాడు బిజెపి మండల అధ్యక్షులు నర్సిములు, ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రచారం చేయడం, రాష్ట్రప్రభుత్వ వైఫ ల్యంను ఎండగట్టడమే తమ ముఖ్య లక్ష్యం అన్నారు. గత నవంబర్ 26 నుండి చేపట్టిన ప్రజాగోస బీజేపి భరోసా యాత్రలో భాగంగా ఈ నెల 10 నుండి 26వ తేది వరకు చేపట్టిన యాత్ర కొడంగల్ నియోజక వర్గంలోని 74 శక్తి కేంద్రాలలోని తుంకిమెట్ల గ్రామంలో నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పాండుగౌడ్, జిల్లా నాయకులు కూర వెంకటయ్య, బాబయ్యనాయుడు, చంద్రప్ప, బుత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జీ నాగురావు, మండల బిజేపి నాయకులు శ్రీనివాస్, ముకుంద్, వెంకటయ్య, రమేష్, ఆశోక్ పాల్గొన్నారు.

## టీచర్ మందలించడంతో విద్యార్థిని ఆత్మహత్య

**బోడుప్పల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** మార్కులు తక్కువ వచ్చాయని టీచర్ మందలించడంతో మనస్థాపం చెందిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నాగర్ కర్నూలు జిల్లా, బల్మూరు మండలం, చెంచుగూడకు చెందిన నిమ్మల రమాదేవి(17) పీర్జాదిగూడలోని శ్రీచైతన్య కళాశాలలో బైపిసి ఇంటర్ ప్రథమ సంవతన్సరం చదువుతుంది. సోమవారం ఉదయం మార్కులు తక్కువ వచ్చాయని టీచర్ మందలించడంతో మనస్థాపం చెందిన రమాదేవి కళాశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసి ిన యాజమా న్యం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్క డి నుండి గాంధీ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి విష యం బయటికి పొక్కడంతో ఎబివిపి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘా ల వారు కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు.

## ఫామ్‌హౌస్ పై పోలీసులు దాడి

**మద్యం, హుక్కా, నగదు స్వాధీనం**

**మొయినాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పక్కా సమాచారంతో పోలీసులు మండలంలోని ఒ ఫామ్‌హౌస్‌పై దాడిచేసి మద్యం, హుక్కా బాటిల్లను స్వాదీనం చేసుకున్నారు. ఎస్ఐ లింగనాయక్ తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూలో గల బిగ్‌బాస్ ఫామ్‌హౌస్‌లో అనుమతులు లేకుండా మద్యం మరియు హుక్కా పార్టీ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో వెంటనే పెట్రోలింగ్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని ఫామ్‌హౌస్‌పై దాడి చేసి, ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించి, ఆరాతీయగా నిర్వహకులు అక్కడ ఉన్న వాచ్‌మేన్‌ల విచారణలో వారిపేర్లు, బి.బి స్వామి, (34) వృత్తి వెటర్నరి డిపార్ట్‌మెంట్ ఉప్పల్ హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తి, అబ్దుల్ మజీద్, గుల్బార్గాకు చెందిన వ్యక్తి, వెల్లడించారు, ఫామ్‌హౌస్ యజమాని పరారీలో ఉన్నాడని తెలిపారు, ఎలాంటి పరిమిషన్‌లు లేకుండా వారు ఫామ్‌హౌస్ నడుపుతు, చట్టవిరుద్దమైన కార్యాకలాపాలకు పాల్పడినట్లు తెలిపారు. కింగ్ ఫిషర్ బీర్లు, ట్రీజర్‌లు, హుక్కా పాట్స్, తధితర మద్యానికి సంబందించినవి సీజ్‌చేసి, మధ్యవర్తుల సమక్షంలో నిందితిడిని స్వాదినంచేసుకోని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదుచేసినట్లు తెలిపారు,

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజల పట్ల అపద్బాంధవుడిగా నిలిస్తున్నారని, కంటి వెలుగు కార్యక్రమం ద్వార ఎందరికో కంటి సమస్యలు తీరనున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కంటి పరీక్షలు చేయించుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండో విడత తెలంగాణ రాష్ట్రం చేపటిన కంటి వెలుగు కార్యక్రమం ఎందరో పేద ప్రజల కంటి సమస్యను దూరం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూర దృష్టితో ఆలోచించి ఇలాంటి కార్యక్రమాలకు సీకారం చుట్టారని అన్నారు. నేడు అనేక మంది కంటి శుక్లలు, కంటి సమస్యలు వంటి వాటితో బాధపడుతున్నారని, అంధత్వం నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. కంటి సమస్యలను బట్టి వారికి సరియైన వైద్యం అందించి అవసరం ఉన్న వారికి కళ్ళాద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని, అవసరమైన వారికి సరియైన కళ్ళాద్దాలు లేకపోతే 15 రోజుల్లో కొత్తవి తయారు చేయించి వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ప్రత్యేకంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజ్, కమీషనర్ వెంకన్నబాబు, డీప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, స్థానిక కౌన్సిలర్ బచ్చలి నర్సింహా, కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకుడు చెట్ల నర్సింహా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, వార్డు ప్రజ లు, తదితరులు పాల్గొన్నారు.

**టెండర్ ప్రకటన**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యాచారం, TB No.141, హైదరాబాద్ జిల్లా కేంద్ర బ్యాంకు PACS MSC స్కీము క్రింద రూ.52 లక్షలు మంజూరు చేసినారు. తేది: 17.02.2023 రోజున టెండరు వేయబడును.

అధ్యక్షులు/CEO



మాట్లాడుతున్న గంగాడి మోహన్‌రెడ్డి

## ముట్రాజ్‌పల్లిలో బిజెపి స్ట్రీట్ కార్నర్

**గజ్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో సోమవారం బిజెపి ఇన్‌ఛార్జి నత్తి శివకుమార్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన బిజెపి సిరిసిల్ల ఇన్‌చార్జి గంగాడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న ఆగడాలను ప్రజలకు వివరించారు. అలాగే శక్తి కేంద్రంలో మీటింగ్ ద్వారా కెసిఆర్ నిరంకుశ పాలనను ఎండగడతామని హెచ్చరించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ ఇన్‌ఛార్జి ధరమ్ గురువారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, పేర్ల శ్రీనివాస్, నలగామ శ్రీనివాస్, కుడిక్యాల రాములు, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు నందాల అశోక్‌గౌడ్, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, మన్నె శశిధర్‌రెడ్డి, శ్రీకాంత్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, కొలుపుల నరేందర్, ఏగొండ, ఆర్‌కె.యాదవ్, మర్కంటి రాములు, పిట్ల రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** బిజెపి అధ్వర్యంలోనర్సాపూర్ పట్టణంలో శివాలయం వీధిలో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. సోమవారం నర్సాపూర్‌లో ప్రజా గోష కార్నర్ మీటింగ్ మూడు భూతులకు ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్న బాదె బాల్‌రాజు, సహాయ ఇంచార్జీగా ఎరుకలి యాదగిరి, భూత్ అధ్యక్షులు మహేందర్‌గౌడ్, జీడిమట్ల బాలు ఆధ్వర్యం లో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శివాలయం వీధి శివాజీ చౌరస్తాలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమా లలు వేశారు. అటుతర్వాత బిజెపి కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇంటింటికి బిజెపి అనే నినాదంతో ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామాల్లో ఈ కార్నర్ మీటింగ్ ద్వార ప్రజలకు బిజెపి పార్టీ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్,నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, సీనియర్ నాయకులు దిగంబర్‌రావు, నాయకులు బాల్‌రెడ్డి, గుండం శంకర్, బాదె కృష్ణ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**-బిఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సల్ల శ్రీనివాస్**



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిఎంఎస్ నాయకులు

**గజ్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జరగబోయే ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం ఉందని, ఈ కార్యక్రమాన్ని కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు పి.శ్రీశైలం, నాగభూషణం, నజీర్, యాదగిరి, కిష్టయ్య, శ్రీనివాస్, దేవయ్య, బాలయ్య, మల్లయ్య, భాస్కర్, రంగయ్య, సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కిషోర్‌బాబు, ఇమామొద్దీన్, విజయ్‌కుమార్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపిటిసి

**మర్కుక్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్‌లో సోమవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఎంపిటిసి నరేందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యశోద, గీత, సరిత, గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, నాయకులు మీసాల శ్రీనివాస్‌రెడ్డి, రాము, సుదర్శన్‌గౌడ్, కంది నర్సింహ చారి, ఆంజనేయులు, నాగరాజు, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శివకుమార్‌ను కలిసిన మైనార్టీ మండల అధ్యక్షులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 13.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ అబుబాయ్ సోమవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లోనూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శివకుమార్ ను మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శివకుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుబాకాంక్షలు తెలియజేశారు.నర్సాపూర్ మండలంలో మైనార్టీ సంక్షేమం కోసం తన వంతు కృసి చేయడం జరుగుతుందని మైనార్టీ మండల అధ్యక్షులు అబుబాయ్ తెలిపారు.ఈ సమయంలో నర్సాపూర్ మండల మైనార్టీ అధ్యక్షలులు అబుబాయ్ తో పాలు పలువురు మైనార్టీ నాయకులు తదితరులున్నారు.



ఎస్ఐ శివకుమార్‌ను సన్మానిస్తున్న మహ్మద్ అబుబాయ్

# నివాస గృహాలను కాపాడాలంటూ దళిత మహిళలు ఆందోళన



గ్రామపంచాయతీ ఆవరణలో ధర్నా చేస్తున్న బాధితులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నివాస గృహాలను కాపాడాలంటూ దళిత మహిళలు గ్రామ పంచాయతీని ఆశ్రయించారు. వివరాల్లోకెళితే గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోగల ఉప్పరి దోమడుగు గ్రామంలో సర్వే నెంబర్ 298 కొత్తది, పాతది 206లో తాతల ముత్తాతల నుంచి నివాసముంటున్నరు. ఆ సర్వే నెంబర్లు గృహ నిర్మాణాలు పోచమ్మ దేవాలయం స్మశానవాటిక, పశువుల పాక, ట్రాన్స్ఫర్మర్లు మొదలగు ఏర్పడి సుజావుగా సాగుతున్న వారి జీవితంలోకి అనుకోని అదితి సర్వేనెంబర్ 298 నాది అంటూ జెసిబిలతో స్థానిక నాయకులు సహకారంతో జరిగిన నిర్మాణాలను నేలమట్టం చేయడానికి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏంటి అని ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి భయాందోళనకు గురిచేస్తున్నారని వాళ్లు వాపోయారు. వారి సమస్యను మొక్కుముడిగా గ్రామ పంచాయతీలో వెళ్లి సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. న్యాయం జరిగేవరకు దీక్ష చేస్తామని వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇకనైనా పూర్వపరాలను పరిశీలించి న్యాయం చేయాలని వారు అధికారులను వేడుకుంటున్నారు. ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ తాత ముత్తాతల నుంచి నివాసముంటున్న గృహాలను ఎవరో అనామకుడొచ్చి లాకుంటా మంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని దళితులకు న్యాయం జరిగేంత వరకు వెన్నునుంటూ ఉండి పోరాడుతామని అవసరమైతే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని రియాక్టర్లపై ధ్వజనమెత్తారు. ఈ కార్యక్రమంలో సాయిలు, నరసింహ, సోమయ్య, పాండు, వెంకటయ్య, యాదగిరి, కళ్యాణ్, ఐలేష్, అశోక్, మహిళలు, నర్సమ్మ, యాదయ్య, భాషమ్మ, యాదమ్మ, భారతమ్మ, లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.



మహిళల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ**

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో సోమవారం మహిళలకు రుతు ప్రేమ పైన అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు ప్లాస్టిక్ కప్స్ వాడకుండా బట్ట కప్స్ మాత్రమే వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగిస్తే ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా సిద్దిపేట జిల్లాలో రుతు ప్రేమ పైన మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు రుతు ప్రేమ పైన అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్,ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు కవిత, విజయలక్ష్మి, ఎంపిటిసి పానుగంటి శారదా రమేష్, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామస్థుల సహకారంతో జాతర నిర్వహించుకుందాం

**ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే జాతరను గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించుకుందామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు.సోమవారం రోజున జాతర ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో పొట్లపల్లి దేవాయలంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర రోజున అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందెలు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్వహించే జాతరకు దాదాపు లక్షా యాభై వేలమంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆస్థాయిలోనే ఏర్పాట్లు చేయాలన్నారు.వచ్చే భక్తులకు ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్ల విషయంలో ఇబ్బందులు కలగొద్దన్నారు. భద్రత ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ సంబందించిన విషయంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జాతరను దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యం కోసం అన్ని మండల కేంద్రాల నుండి హుస్నాబాద్ డిపో నుండి బస్సులు నడపాలని వీలయితే డిపో మేనేజరు తమ ఆర ఎంతో మాటా ్లడి జిల్లా కేంద్రాల నుండి సైతం బత్తులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల,ఆర్డీవో ఎవో బిక్షపతి,తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం,సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక జాతర ఉత్సవాలు

**బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఘనంగ నిర్వహిస్తున్న మల్లన్న జాతరలో పాల్గొన్న చిట్కుల్ సర్పంచ్, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా ఆయనను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించడంతో ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుదని నీలం మధు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖల్లో అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, యాదగిరి యాదవ్, దేవరాజ్ యాదవ్, సురేష్ యాదవ్, లచ్చయ్య యాదవ్, సహదేవ్ యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్‌రాజ్ యాదవ్, వెంకటేష్, నాగులు, విక్రమ్, మల్లేష్, గోపాల్, శ్రీనివాస్, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మండలాలవారీగా ఈ మాసంలో నిర్దేశించిన విధంగా అయిల్‌ఫామ్ మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వ్యవసాయ అధికారులను టెలికాన్ఫరెన్స్ ద్వారా అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో అయిల్ ఫామ్ తోటల పెంపకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో అయిల్ ఫామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 8000 ఎకరాలలో సాగు జరుగుతుందన్నారు. అలాగే ఈ మాసంలో జిల్లాకు 2217 ఎకరాల లక్ష్యాన్ని 23 మండలాల వ్యవసాయ అధికారులకు మండలాల వారీగా టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటీ వరకు 410 ఎకరాలకు రైతులను గుర్తించి రైతు వాటా చెల్లించడం జరిగిందన్నారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షలు నిర్వహించి కొత్త రైతులను గుర్తించి త్వరగా లక్ష్యాన్ని చేధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థాయిని అధిగమించవచ్చు

**గజ్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయస్థాయిలో ఉన్న విద్యను తెలుసుకోవడానికి టివైఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది తలకొక్కుల రాజు ఆధ్వర్యంలో ఉచిత పుస్తక పఠనతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని టివైఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా టివైఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తలకొక్కుల రాజు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదలకు మంచి విద్యను అందించడానికే ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం తమ సంస్థలో ఉచిత పుస్తకాలతో పాటు గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎవరి వద్ద ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా గ్రంథాలయం, కంప్యూటర్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. తమ సంస్థ ద్వారా కొన్ని వేల పుస్తకాలు, కంప్యూటర్స్ ఏర్పాటు చేశామని పట్టణ, గ్రామీణ విద్యార్థులతో పాటు గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే వివిధ ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి మా సంస్థ యొక్క విశిష్టతను, అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వారికి తెలుపడం జరిగిందన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తుమ్మ శ్రీనివాస్, దేశబోయిన నర్సింలు, మన్నె కృపానందం, ఆంజనేయులు, చిప్పల యాదగిరి, మైస రాములు, లింగం, శిలసారం ప్రవీణ్, కూరాకుల సాయిబాబా, ఎల్లం, సత్యనారాయణ, మోచి ప్రభాకర్, ప్రకాష్, పోతగళ్ళ లింగం, ముంద్రాతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే. రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్

**కొల్చారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండలం పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతలక్ష్మారెడ్డి లకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం కులదైవం అయినటువంటి శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్నందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అదే విధంగా కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్న్ను సిసి రోడ్డు పనులకు గ్రామసర్పంచ్ చిరునగారి గోదావరివెంకట్‌రాములు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా సిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతలక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నుండి కిష్టాపూర్ గ్రామం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు. మును ముందుగా కిష్టాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో కొల్చారం జెడ్పిటీసీ ముత్యంగారి మేఘమాలసంతోష్‌కుమార్, ఎంపీపీ మంజులకాశీనాథ్, మాజీ జెడ్పిటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చిరునగారి గోదావరివెంకట్‌రాములు, జెడ్పికో-ఆప్షన్ మెంబర్ మన్‌సూర్, వార్డు మెంబర్ ప్రవీణ్, యాదవసంఘం సబ్యులు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయమైన రోడ్డును వెంటనే బాగుచేయాలి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి గంగ్వర్ చౌరస్తా వరకు గుంతల మయమైన ఈ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని, అల్లాదుర్గం నియోజకవర్గ సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం వందలాది వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగుతాయని, ప్రయాణీకులుక నరకప్రాయమైన ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు రెన్యూవల్ చేయకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయిపల్లి దగ్గర ఉన్న మంజీరా బ్రిడ్జి పురాతనమైనదని, ప్రమాదకరంగా మారిందని ప్రభుత్వం వాహదారలకు ఇబ్బంది లేకుండా మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించి ప్రయాణీకులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కు, ఆర్‌అండ్‌బి, ఎస్‌సి కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అంజేసినట్లు ఆయన తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్‌పై అవినీతి ఆరోపణలు అర్ధరహితం

**-బిఆర్‌ఎస్ బిసిసెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కన్నాయాదవ్**

**గజ్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని హంగులతో అభివృద్ధి చేశారని, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిపై అవినీతి ఆరోపణలు చేస్తూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం ఎంత వరకు సమంజసమని బిఆర్‌ఎస్ బిసిసెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొనమైన కన్నాయాదవ్, నాచారం దేవస్థానం డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి సిఎం కెసిఆర్ సారధ్యంలో 8 సంవత్సరాల కాలంలో జరిగిందన్నారు. మున్సిపల్ పాలకవర్గం వారి స్వలాభం కోసం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టారన్నారు. ఏ వార్డులో అభివృద్ధి జరగలేదో బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలమైన మాకు తెలియజేయాలని, ప్రతి వార్డులో నిధుల కొరత లేకుండా అభివృద్ధి చేశారన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరిగినా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కౌన్సిలర్లుగా గెలువడానికి బిఫారం ఇచ్చిందని పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలన్నారు. గతంలో సైతం మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఎన్నిక విషయంలో అధిష్టానాన్ని ధిక్కరించి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు వారు అనుకున్న వారికి కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారని, మరోసారి అదేరీతిలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళిపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టారన్నారు. మున్సిపల్ చైర్మన్ అవినీతి చేసినట్లయితే ప్రజాక్షేత్రంలో సమావేశం పెట్టి అవినీతిని నిరూపించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో క్యాంపుకు వెళ్ళిన కౌన్సిలర్లు వార్డు సభ్యులకు, కార్యకర్తలకు, ప్రజలకు సమాధానం చెప్పాల్సివుంటుందని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మర్రి స్వామి, నాయకులు సాయిబాబా, చిట్టాపురం రాజు, హరికృష్ణ, మోహన్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్నాయాదవ్, నరేష్‌గౌడ్



స్వయం పరిపాలనా దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు

## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

**నర్సాపూర్, ఫిబ్రవరి 13.ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామ శివారులో గల కస్తూరి బా గాంధీ పాఠశాలలో సోమవారం ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులు కలిసి స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయలు వేషాధారణతో తరగతి గదిలోని విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఈ మేరకు విద్యార్థులు ఉపాద్యాయలుగా వ్యవహరిస్తు పాఠలను బోధిస్తున్న క్రమాన్ని పాఠశాల ఇంచార్జీ స్పెషల్ ఆఫీసర్ మమత పర్యవేక్షించారు. ఇందులో ఎవరు ఉత్తమఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను గుర్తించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జీ స్పెషల్ ఆఫీసర్ మమత మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఇటువంటి స్వయం పరిపాలనా దినోత్సవాలను జరుపుకోవడం వల్ల విద్యార్థుల్లో మనోధైర్యం పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విశాలాక్షి, జబీనా, గీతా, మల్లిక , శోభ, సవీనా పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో పాస్టర్ల ఐక్య వేదిక



ఐక్య వేదికలో పాల్గొన్న పాస్టర్లు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని క్రైస్తవ మండల అధ్యక్షుడు పాస్టర్ దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజక వర్గ పాస్టర్ల అసోసియేషన్ ఐక్యవేదిక కార్యక్రమానికి సుమారు 300 మంది పాస్టర్లు హాజరైనారు. పటాన్‌చెరువు నియోజకవర్గంలోని అమీన్‌పూర్, పటాన్‌చెరువు, రామచంద్రాపూర్, జిన్నారం, గుమ్మడిదల బొల్లారం మున్సిపాలిటీ, తెల్లాపూర్ మున్సిపాలిటీ, మండలాలలోని ఆయా చర్చిలకు సంబంధించిన పాస్టర్లు గుమ్మడిదల, బొల్లారం మున్సిపాలిటీ, తెల్లాపూర్ మున్సిపాలిటీ, మండలాలోని ఆయా చర్చిలకు సంబంధించిన పాస్టర్లు గుమ్మడిదల స్థానిక న్యూ ఇండియన్ పెతుకోస్తు చర్చి ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ దినకర్ మాట్లాడుతూ నెలలో ఒకరోజు నియోజకవర్గంగా పాల్గొని వారి కష్టసుఖాలను వారికి ఎదురయ్యే సమస్యలను తెలియజేసుకొనే ఒక పరిచయ వేదికగా భావించి ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా స్పందించే విధంగా చర్చి పాస్టర్ల భవిష్యత్ కార్యాచరణ పలు అంశాలపై చర్చించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ ప్రశాంత్, అన్ని చర్చి సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిర్వాసిత మహిళల ఆందోళన

**-నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తాం: ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసిత మహిళలు సోమవారం సాయంత్రం చాకటి పడే సమయంలో అకస్మాత్తుగా ఆందోళనకు దిగారు. కొద్ది రోజులుగా తమకు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ప్రాజెక్టు వద్ద మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ఉన్నారని విషయం తెలుసుకున్న వారు పెద్ద ఎత్తున పాల్గొని పునరావాస ప్యాకేజీ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ బైటాయించారు. పోలీసులు వారికి ఎంత నచ్చజెప్పినా వినిపించుకోలేరు. తమ సమస్య పరిష్కరించేంత వరకు కదిలేది లేదని ఆందోళన సాగించగా క్యాంప్ కార్యాలయం నుండి బయటకు వచ్చిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నిబంధనల ప్రాకరం నిర్వాసిత మహిళలకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడం కుదరదని ఈవిషయం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెల్తాను తప్పితే తమ చేతిలో ఏం లేదని చెప్పి వెళ్లిపోయారు.ఎమ్మెల్యే వెళ్లిన అనంతరం పోలీసులు నిర్వాసిత మహిళలకు నచ్చజెప్పి కార్యాలయం నుండి పంపివేశారు.

## బంగారు తెలంగాణనా లేక సర్పంచ్‌ల ఆత్మహత్యల తెలంగాణనా?

**కాంగ్రెస్ పార్టీ నాయకులు యనగండ్ల నరేందర్ డిమాండ్**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ తెచ్చుకున్నది ఆత్మహత్యల కోసమా కోసమేనా దొరల అహంకార పాలనలో గాడి తప్పిన తెలంగాణ రాష్ట్రం గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామని గ్రామ ప్రజలకు మాటిచ్చి మాటకు కట్టుబడి పనులు చేస్తే సకాలంలో బిల్లు చెల్లించక అప్పులు చేసిన తెచ్చుకున్న డబ్బులకు వడ్డీ కట్టలేక దిక్కుతోచని పరిస్థితుల్లో గ్రామ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికి కారణం ఎవరు ప్రజలు ఎప్పటికప్పుడు పన్నులు చెల్లిస్తుంటే ప్రభుత్వమేమో ప్రజల సొమ్ముకు పక్కదారి పట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇలాంటి సర్పంచులు తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది దీనస్థితిలో ఉన్నారు. అధికార పార్టీలో ఉన్న సర్పంచ్‌లు చెప్పుకుంటే సిగ్గుపోతుంది. చెప్పుకోకపోతే ప్రాణం పోయే విధంగా ఉందని బోరున ఏడుస్తున్నారు. ప్రతిక్షణంలో ఉన్న సర్పంచ్‌లు చెప్పుకోలేక మనసులో కుమిలి పోయి ఇజ్జత్ పోయు ముఖం చూపించలేక సిగ్గుతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి ప్రభుత్వం ఉంటే ఎంత లేకపోతే ఎంత ఇప్పటికైనా సిఎం కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, కానీ వెంటనే స్పందించి ఇప్పటివరకు గ్రామ పంచాయతీలో ఉన్న పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి సర్పంచ్‌ల ప్రాణాలు కాపాడండి ఎలాగో తెలంగాణ కోసం ఆత్మహత్యలు చేసుకుందాం. ప్రజలు ఇప్పుడు మీరు చేస్తున్న ఇబ్బందులకు మళ్లీ సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకోవడం సిగ్గుచేటు ఒకసారి ఆలోచించి వెంటనే నిధులు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు యనగండ్ల నరేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టామని హెచ్చరించారు.

## ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ గీతా భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలోని నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో 17 సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఈ కళాశాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అయినప్పటికి కళాశాల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో భూపాల్‌రెడ్డి పాత్ర ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు శ్రద్దసక్తులతో చదివి తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ దేవానంద్‌ముదిరాజ్, జెడ్పిటీసీ గంగుల సుధాకర్‌రెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ, సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, సోమిరెడ్డి, పరమేష్, కుకమార్ గౌడ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.